


# "టాకీ లెక్చరు"

"శ్రీ బస్తీమనిషి"



మొదట్నించీ నాకు టాకీలంటేనూ మా చెడ్డ మంట. టాకీలను గురించి కొద్దిగా లెక్చర్ యివ్వమని ఎవ్వరైనా అడ్గుతారేమో యని చూస్తా. అబ్బే! ఎందుకడ్గుతారూ? నా మనసుకి, టాకీకి విరోధం అని వాళ్ళకు తెలిస్తేగా? పోనీ పదిమంది స్నేహితులు కల్సినప్పుడు నేనే టాకీలను తిడ్తూ మాట్లాడ్తున్నా వాళ్లు నామాట వినిపించుకోరుగా. అంటే నామాటమీద వారలకు గౌరవము లేక కాదు. టాకీలమీద వాళ్ళకు మహా గౌరవం ఉండటంచేత. పత్రికలకు ఏదైనా టాకీ విషయమై వ్యాసం వ్రాసి పంపిద్దామంటే మాటల్లో (అంటే లెక్చర్) చెప్పేటంత ఫోర్సు వ్రాతలో రాదుగా. (నాకే రాదు) టాకీ లనేక వేలమంది చూస్తున్నారుగదా? దానివల్ల కలిగే నష్టా లెవరైనా గెస్ చేశారేమో అనుకుంటా. అబ్బే! నామాత్రం తెల్వి కూడా ఉంటుంది వాళ్ళకు?

౨

లెక్చర్లుచెప్పటలో నేను పేరుపొందినవాడనౌటచే ఏదైనా లైబరీలకుగాని, మీటింగులకుగాని మా వూళ్ళోనూ, ఆ చుట్టుప్రక్కల ఊళ్ళలోనూ, నన్ను లెక్చర్లు యివ్వమంటారు. లైబ్రరీ యానెవర్సరీలలో ఎంతమటుకూ వాళ్లు "పుస్తక భాండాగారమువల్ల కలిగే ఉపయోగములు" లేక "ఆంధ్ర భాషౌన్నత్యము" మొదలైన సారస్వతాలనుగురించి చెప్పమంటారు. మీటింగులలో కూడా నాకు యిష్టమైనదికాకుండా ఏదో చెప్పమంటారు. పోనీ ఏ లెక్చర్లోనో ఒక లెక్చరులో ఆ టాకీవిషయంకూడా కలిపి మాట్లాడుతుంటే ఆడియన్సు (ప్రేక్షకులు) "ఆపవయ్యా! పెద్దమనిషి! నిన్నెవ్వరాసంగతి చెప్పమన్నారు. నువ్వు చెప్పే సంగతికి దానికి ఏమైనా సంబంధం ఉందా?" అని గట్టిగా కేక వేస్తాడు. అప్పుడేంచెయ్యాలి నేను?— వెంటనే ఆ విషయాన్ని గురించి మాట్లాడటం ఆపెయ్యాలి. ఈవిధంగా టాకీలనుగురించి మాట్లాడుటకు ఛాన్సు దొరకుతుందేమో యని మహా కష్టపడ్డా నమ్ముతారో లేదో.

౩

చిన్నప్పట్నించీ రామారావుకి నాకూ, ఓ కంచంలో తిని ఓ మంచంలో పడుకొనేంత స్నేహం. అతడు బి. యే. బి. యల్. ప్యాసయి బస్తీలలో ప్లేసులేమిచే పెంటపాడులో ప్లీడర్ బల్లకట్టి ప్రాక్టీసు చేస్తున్నాడు. నాకు

టాకీలంటే ఎంతఅసహ్యమో అతగాడికంత యిష్టం. ఇక్కడ మా యిద్దరి మనసులు విడి, వేరువేరు త్రోవలు త్రొక్కుతవి. అక్కడికే ఎన్నోసార్లు చెప్పేది. "ఓరీ రామారావూ! జ్ఞానంలేని ప్రజలంతా టాకీలంటే పడి చస్తారు; జ్ఞానం పూర్తిగాఉన్న నాకు నీవు స్నేహితుడవై కూడ ఆ పాడు మనుషులలో కలుస్తున్నావ"ని. నామాటలు నా మొహానే దులిపేవాడు. ఆ కోపంచే కొన్నాళ్ళవఱకు వాడితో మాట్లాడటం మానేసేవాణ్ణి. నాతో మాట్లాడకపోతే వాడికి తోచేదేకాదు. (నిజంపడితే నాకు అంతే) కాని, పాడు టాకీ విషయం"గూర్చి మాలో మాకు భేదాభిప్రాయాలు కలిగేవి. ఒకనాడు నవ్వుతూ "ఓరీ! నీవు ప్లీడరువు కదా! నీమాట పెంటపాడులో యింటింటనూ ప్రఖ్యాతిగాంచింది. నీమాట కద్దుపెట్టువారు లేరు. కనుక నేను టాకీలనుగురించి ఓ లెక్చరు యిస్తా. నీవు నలుగుర్ని పిలిపించి ఒకసభ ఏర్పాటుచేసి దానికి నీవే ప్రెశిడెంటుగా ఉండు.—ఈ వొక్కదఫాకు నా కట్టి ఛాన్సు ఓపిక పట్టి యియ్యి"అని ప్రశ్నించా. నేను వాడిని అడిగిన ఘడియ మంచిదౌటచే, కాసేపు వానకొట్టీ కాసేపు మబ్బుపట్టీ దుర్దనంగా ఉండుటచూచి ప్రజలు "ఏమిటిది కురిస్తే కుంభవర్షం కురియాలి! లేకపోతే బాగా ఎండకాయాలి! ఎటూకాకుండా పనులను చెడకొట్టుతోంద"ని అయిష్టపడినట్లు, కాసేపు విరోధంగా కాసేపు స్నేహంగా ఉండుటం యిష్టంలేక రామారావు "అల్లాగే ప్రిశైడు చేస్తాలే" అన్నాడు. అప్పుడు నా సంతోషం ఎల్లాఉందని చెప్పను. నిండు చంద్రుణ్ణి చూసి సముద్రం పొంగినట్లు పొంగింది.

౬

మర్నాడు (పెంటపాడులో) గోడలపై వాలు పోష్టరపై కాపిటల్ లెటర్సుతో "టాకీలను గురించి ఈరోజున పెద్దగుడివద్ద శ్రీ పెరుగు రామారావు బి.యే. బి. యల్ ప్లీడర్ గారి యధ్యక్షతక్రింద శ్రీయుత గారెల గానీనాధ్ గారు (రాజమండ్రి) ఉపన్యసింతురు." అను ఎడ్వ


టి. సి. యన్. గోల్డెన్ మెటల్

జ్యూయలరి మార్టువారి వివిధరకముల

ఆభరణములు, లోక ప్రశస్తమైనవి.

వివిధ రకములలో సౌందర్య పోషణ ప్రయత్నమే మా ఆశయము

| | |
|---|---|
| ఉంగరము 1-కి రూ. 2-0 | వంకీ వడ్డాణము పెద్దసైజు 1-కి రూ. 2`-0 |
| గాజులు పెద్దసైజు జత 1-కి 3-0 | ,, బేబిసైజు 1-కి రూ. 10-5 |
| ,, మీడియం సైజు జత 1-కి 2-8 | గుండీలు 1-కి అణాలు 0-5 |
| ,, బేబిసైజు జత 1-కి 2-0 | షర్టు చేతిగుండీలు సెట్టు 1-కి 2-0 |
| చైను పెద్దసైజు సేటు 1-కి 7-0 | గజ్జెలు కట్టిన వంకి 1-కి రూ. 15-0 |
| ,, బేబిసైజు సేటు 1-కి 5-0 | సాదావంకి గజ్జెలులేనిది 1-కి 7-8 |

వి. పి. ఖర్చులు ప్రత్యేకము. ప్రత్యేకము స్త్రీలకొరకు స్థాపింప బడినది.

మాచేత తయారుచేయబడెడు మెటల్ బంగారు ఆభరణములు మా సోదరీమణులకు సంతృప్తి కలుగజేయునని నిశ్చయముగా చెప్పగలము. ఒకసారి మీ దృష్టిని మా నగలపై ప్రసరింపజేసినచో మీ సౌందర్యాభిలాషులనగు మా ప్రయత్నము మీకు తెలియగలదు. క్యాటలాగు ఉచితము. నేడే వ్రాయుడు.

టి. సి. నాగలింగప్ప అండు కంపెని,

280, వాల్‌టాక్సురోడ్డు, పోస్టుబాక్సు నెం. 516,

పార్కుటవున్ పోస్టు, మద్రాసు.

ఏజంటు:—పటేల్ స్టోర్సు, మునిసిపల్ హైస్కూల్ రోడ్, బెజవాడ.



ట్రైజు మెంటు చూసే సరికి నే నిదివరలో టాకీలను గురించి చెపుతానను కొన్న కొన్ని ముఖ్యమైన పాయింట్లు మరిచిపోయినా వారవరు లోద్దు సంతోషం చేత. ఆనాడు రామారావు భోంచెయ్యమన్నాడు తనింట్లో. భోజనాల యేటప్పటికి 12 గంటలు టంఘున కొట్టింది. కొంచెంసేపు మంచంపై నడుంవాల్చా భుక్తాయాసంతీరేందుకు. నిద్ర రెండు కుపట్టుంది. దృష్టంతా టాకీలెక్చరు మీదుంటే. ఇంతట్లో రామారావు గారీ నాథ్! లే! మూడు మువ్పావయింది" అన్నాడు. అప్పు డిద్దరంకల్సి కామయ్య కాఫీహోటలలో చెరోకప్పు కాఫీ త్రాగి గుడివద్దకు వెళ్లాం. గుడివద్ద ఎటులెక్క పెట్టినా మే మిద్దరం కాక ఎనమండుగురున్నారు. వాళ్లైనా రామారావు ప్రోత్సాహంచేత వచ్చిన వాళ్లే. ఈ ఎనమండుగురుగుంలో నొకడు అధ్యక్షుని కుర్చీలో కూర్చోపెట్టి (అంటె లెక్చరు చెప్పి—ఆయన ప్రెశిడెంటుగా ఉంటాడని) (నాడబ్బు పెట్టికొన్నట్టి పూలమాల ఆయన మెళ్ళో వేశాడు.

౧

అనంతరం అధ్యక్షుడు లేచి నన్ను గూర్చి నాల్గు మాటలు చెప్పి నన్నింక లెక్చరు ప్రారంభించ మన్నాడు. అప్పుడు నేను—

"అధ్యక్షా!

అష్ట సోదరులారా!

(లేక)

సోదరాష్టకమా!

ఆంధ్రదేశంలోకి యీపాడు టాకీలొచ్చి ఎటులేదన్నా సుమారు ఐదారు సంవత్సరాలు లోపు. ఇవ్వి మనకు తీసికొని వచ్చిన నష్టాలు పూడుటకు కావలసిన కాలము వందేళ్లుపైన. [ఇహముందు టాకీరాకలను బట్టి ఆనెంబరాఫ్ డేసు హెచ్చుతగ్గులు మార్తాయి) ప్రస్తుతం అవ్వి మనకు తెచ్చిన నష్టాలను గురించి రెండు మూడు మాటల్లో చెప్పి సభముగిస్తా మొదటిది టాకీల్ల నాట్యకళ చెడుతుంది ఎట్లాగంటారా:—రెండణాలు పెడ్తే నేలపై కూర్చొనేవారు సీతాకళ్యాణం, చింతామణి లవకుశ మొదలైన టాకీనాటకాలు చూడవచ్చును. పావలాపెట్టి నాటకాని కెవరు వెళ్తారు. కాబట్టి నాటకం చూడటం మానేస్తారు. డబ్బు గిట్టు బాటు లేదని నాటకాలు మానేస్తే నాట్యకళ నశిస్తుంది. నాట్యకళాభివృద్ధి కోసండబ్బు పెట్టుబడి పెట్టెవారికే నాటకాలు వేయించేదాతలులేరు. (కొన్నో గొప్ప నటకులను కూడ పోషించాలియీాదాతలు)

౨

రెండు !-ఏనటుడో ఒకనటుడు ప్రధానపాత్రధరించి ఒకటాకీలో బాగా యాక్టును చెయ్యలేక గాని. పాట పాడలేకగాని, తన వేషం బాగా పోషించలేక చెడగొడ్తాడు. మగ్నాడు నేల ఒకఅణా (రు 0-1-0) పెట్టి సిటీలో గాని టౌనులోగాని చివరకు చిన్న పల్లెటూరులో గాని యితని చేత "ఫలానాయిన..."బ్రాకెట్టులో సినిమా యాక్టరు లని వేసిబాగా యడ్వర్టైజు మెంటు చేసివేషం వేయించి నాటకం ఆడిస్తె బేడాపెట్టి యీ మహానుభావుణ్ణి చూట్టానికి టాకీకి వెళ్ళిన బాబులు వస్తారా?—(రారు) ఇతడే కనుక టాకీకి వెళ్ళకుండా ఏబస్తీలోనో వేషంవేసి ఆరోజున అట్లా చెడిపోతే మరోనాడు యింకో బస్తీలో పేరుపొందుతాడు ఈటాకీల్లోఅల్లా వీలుంటుందా?ఉండదనుకొంటా. టాకీతీయటం ఆలీశ్యం (బహుశా సగంతీస్తుంటే నేఫలానా టాకీ త్వరలో వస్తోందని పత్రికల్లో ప్రతి ధ్వనిస్తుంది. అన్నిచోట్లకు (అంటే సినిమా లెక్కడ ఉంటే అక్కడకు) పంపిస్తారు. పాపం ఆయాక్టరుపేరున కెంత దుర్దశ పట్టిందో చూడండి. ఆనటుడు ఒక వూరిలో కాబోతే యింకో వూళ్ళో పేరు పొందువాడు తనపాత్రను పోషించి. ఈటాకీ రాకపోతే యింకోటాకీలో బాగా చేస్తాడంటారేమో ఒక నాటకం ఒవూళ్ళో ఆడ్తే ఆరాత్రికి ప్రధాన పాత్రకి షుమారు 40 లేక 50 రూపాయి లిస్తేచాలు టాకీలకో అట్లాకాదు. ఫిలిం తీసేటప్పటికె అధమ పక్షం ఐదునెల్లు టైము తీసుకోటమే కాకుండా ఆయాక్టరుకి పది వందల రూపాయలు యియ్యాలి. ఎన్నివందలు రూపాయలిచ్చి యిలెన్నిసార్లు యీా నటుణ్ణి టాకీ యెక్కిస్తారో చెప్ప డి! ఈవిధంగా నటుడుకూడా టాకీవల్ల పేరు పోకొట్టుకొనుచు

న్నాడు. పైగా ఆడవేషాలు ఆడవాళ్లే వెయ్యాలి. పరపురుషుల ప్రక్క, కథానాయకురాళ్ళుగా. ఇది ఒక పెద్ద నష్టం.

## ౯

ఇప్పటికే "షుమారు ఆరుగంటలయింది. ఇంతటితో ముగిస్తా" అనిచెప్పి నా లెక్చరు ఆపేశా. వెంటనే అక్కడొక (ఆ మొనముండుగురిలో) చిత్రగుప్తుడు (అంటే కలియుగ పత్రికా రచయిత) "మీరు చెప్పిన ఉపన్యాసం చాలా బాగుంది. మా చిత్రగుప్త పత్రికకు పంపేందుకు ఆ ఉపన్యాసం అంతా క్లుప్తంగా వ్రాశినాను. మీరు చెప్పేటప్పుడు. అది తప్పక పంపిస్తా" అని అన్నాడు. నేను మొదలనుకొన్నట్లు నే ఫోర్సుగా టాకీలనుగురించి లెక్చరు విసిరా. నే చెప్పిన ఫోర్సుముక్కలే (మాటలు) కోట్సు చేసుకొని పత్రికకుకూడా పంపుతాడు కాబట్టి రెండువిధాలుగా టాకీ నష్టాలనుగురించి లోకానికి తెలుస్తుంది గదా అని సంతోషించా. ఇంతట్లో అధ్యక్షుని అంత్యోపన్యాసంతో, అష్టప్రేక్షకుల కరతాళధ్వనులతో సభముగిసింది.


## హస్తరేఖా శాస్త్రము



విశదముగా తెలియగల 800 చిత్రములతోగూడి శ్రీ, బాలుర సైతము చదువుట కనుకూలించు తేట తెల్లంబగు నాంధ్ర వచనరూపమగు నీగ్రంథముచేత ఆయుస్సు, వివాహాలాభము, గుణము, శక్తి, బుద్ధి, అదృష్టము, సంతానము, లౌకిక సుఖము, వ్యాజ్యము. శక్తి ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ, మరణము మొదలగు ననేక విషయములను సులభముగా దెలిసికొన వచ్చును. ఇంకను, విధిప్రేరణము, జీవిత రహస్యములను తెలియజేయుటకై గల్గు సాధనంబు లన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించి యున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పబడు త్రికాల వృత్తాంతంబులను దెలియుటకు ఈ గ్రంథము కల్పవృక్షము వంటిదని దీనీ నామూలాగ్రము ఒక్కమారు చదువువారే చెప్ప సాహసింతురనుట నెంతయు సందియంబు లేదు.

దీని వెల 2-0-0

ఆనందబోధిని ఆఫీసు, సౌకారుపేట మదరాసు.

# ఆనంద ఆంగ్ల భాషాబోధిని

728 పేజీలు

16 నిండు పేజీ చిత్రములు

తెనుగు తెలిసిన మీరు స్వయముగ మూడు మాసములలో ఆంగ్లమును వ్రాయను, చదువను, మాటాడను నేర్చుకొనగలరు.

వ్రాత, ఉచ్చారణ అన్నీ స్వయముగ మీకు సావకాశము గల సమయములందు దినమున కొక గంటవంతున చదువుచు నేర్చుకొన గలరు. ఈ దినములందు ఆంగ్లపరిచయ మవసరము. అవకాశమున్న సమయమున యిటులుండరాదు. ఒక మహాభాష నింత సులభముగ మీకు తెలుపగల 728 పేజీల గ్రంథమేది? ఆనంద ఆంగ్లభాషాబోధిని.

నేడే యీ గ్రంథమును తెప్పించి ప్రారంభించి భాషా పరిచయము కలిగించుకొనుడు.

గ్రంథము వెల 2 రూపాయలు.

పోస్టేజి 9 అణాలు.

ఆనందబోధిని ఆఫీసు,

సౌకారుపేట, మదరాసు.